ఆకాశ్, సాయితేజ

ఆన్‌లైన్ గేమ్‌లకు అలవాటు పడి..

దొంగతనాలు చేస్తూ దొరికిన ఇద్దరు యువకులు

ఘట్‌కేసర్, జూలై 11: ఆన్‌లైన్ గేమ్‌లకు అలవాటు పడి.. దొంగతనాలు చేస్తున్న ఇద్దరు యువకులను గురువారం ఘట్‌కేసర్ పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ సైదులు కథనం ప్రకారం.. కొండాపూర్‌లో రేణుక టీ కొట్టు నిర్వహిస్తున్నది. గత నెల 17న ఇద్దరు యువకులు టీ కొట్టు వద్దకు స్కూటీపై వచ్చి సిగరెట్ కావాలని అడిగారు. రేణుక ఇచ్చే క్రమంలోనే ఆమె మెడలో ఉన్న పుస్తెల తాడును తెంచుకొని స్కూటీపై పారిపోయారు. బాధితురాలు ఘట్‌కేసర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. దర్యాప్తు చేపట్టారు. గురువారం శివారెడ్డిగూడెం వద్ద పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా, స్కూటీపై ఉన్న ఇద్దరి యువకులు సాయి తేజ(21), ఆకాశ్(20)ను అనుమానంతో అదుపులోకి తీసుకొని విచారించగా నేరం అంగీకరించారు. పోలీసులు ఇద్దరిని అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు.

నాంపల్లి కోర్టు.. నిరసన వ్యక్తం చేస్తున్న న్యాయవాదులు

న్యాయవాదిపై దాడికి నిరసనగా..

నాంపల్లి కోర్టులో విధుల బహిష్కరణ

నాంపల్లి కోర్టులు, జూలై 11 (నమస్తే తెలంగాణ): సిద్దిపేటకు చెందిన న్యాయవాది రవికుమార్‌పై ఏఎస్ఐ అకారణంగా దాడిచేసి తీవ్రంగా గాయపరిచారు. ఈ ఘటనను ఖండిస్తూ నాంపల్లి కోర్టులో న్యాయవాదులు విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. దాడిని ఖండిస్తూ పెద్ద ఎత్తున పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా హైకోర్టు బార్ కౌన్సిల్ సభ్యుడు జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. తక్షణమే న్యాయవాదుల రక్షణ చట్టం అమలు చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. న్యాయవాదులపై రోజు రోజుకూ దాడులు పెరుగుతున్నప్పటికీ ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో నాంపల్లి కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజ్యవర్ధన్‌రెడ్డి, కోశాధికారి రామాంజనేయులు, సంయుక్త కార్యదర్శి రమేశ్, సభ్యులు, మహిళా న్యాయవాదులు, సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

స్విమ్మింగ్ పూల్‌లో విద్యుత్ షాక్.. ఇద్దరి పరిస్థితి విషమం

పహాడిషరీఫ్, జూలై 11: పహాడిషరీఫ్ పరిధిలోని జల్‌పల్లి గ్రామం మరాఠీ భవన్ సమీపంలో ఉన్న ఫ్లోరల్ వ్యాలీ ఫామ్ హౌస్‌కు సరదాగా వెళ్లిన కుటుంబ సభ్యులు విద్యుత్ షాక్‌కు గురయ్యారు. ఈ ఘటన గురువారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు.. స్థానికుల కథనం ప్రకారం.. నగరానికి చెందిన ఓ వ్యాపారి కుటుంబం సరదాగా ఫామ్ హౌస్‌కు వచ్చారు. ఫామ్ హౌస్‌లోని స్విమ్మింగ్ పూల్‌లో ఈత కొడుతుండగా.. ఆకస్మాత్తుగా వచ్చిన గాలి వానకు సమీపంలోని విద్యుత్ తీగలు తెగి స్విమ్మింగ్ పూల్‌లో పడ్డాయి. దీంతో స్విమ్మింగ్ పూల్‌లో ఉన్న 16 మంది విద్యుత్ షాక్‌కు గురయ్యారు. వారిలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. బాధితులను ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని బాధితుల వివరాలు సేకరించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

ఎస్సై కాలర్ పట్టుకున్న మహిళ

భార్యాభర్తల అరెస్టు

మల్కాజిగిరి, జూలై 11: చెత్త వేస్తున్నారంటూ ఎదురింటి వారిచ్చిన ఫిర్యాదుతో అల్వాల్ పోలీసులు బాధ్యులపై కేసు నమోదు చేశారు. ఇన్‌స్పెక్టర్ రాహుల్‌దేవ్ కథనం ప్రకారం.. ఓల్డ్ అల్వాల్ గణేశ్ ఎన్‌క్లేవ్ నివాసులు వెంకటేశ్వర రావు, శిల్పా దంపతులు. వెంకటేశ్వర రావు ఉస్మానియా యూనివర్సిటీలో లెక్చరర్‌గా పనిచేస్తున్నాడు. వీరి ఇంటి ఎదురుగా పవన్ ఇల్లు ఉంది. పవన్ గోడ వద్ద వీరు చెత్త వేస్తున్నారు. చెత్త వివాదం ప్రతిరోజూ ఈ రెండు కుటుంబాల మధ్య జరుగుతోంది. విసిగిపోయిన పవన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన ఎస్సై సురేశ్ ఇరు కుటుంబాలను బుధవారం పోలీస్ స్టేషన్‌కు పిలిపించారు. ఇద్దరికి కౌన్సెలింగ్ ఇచ్చి మరోసారి గొడవ పడొద్దంటూ సూచించారు. దీంతో వెంకటేశ్వరరావు దంపతులు ఆవేశానికిలోనై ఎస్సై సురేశ్‌పై అసభ్యపదజాలంతో దూషించారు. ఎస్సై వారిని వారిస్తు.. మీపై కేసు నమోదు చేయాల్సి వస్తుందని సూచించాడు. శిల్పా కోపంతో ఎస్సై కాలర్ పట్టుకుంది. భార్యాభర్తలపై పోలీసులు కేసు నమోదు చేసి, ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

యూ ట్యూబర్ ప్రణీత్‌హన్మంతు రిమాండ్

14 రోజుల జ్యుడీషియల్ కస్టడీకి తరలింపు

నాంపల్లి కోర్టులు, జూలై 11 (నమస్తే తెలంగాణ): తండ్రి, కూతురు ఆడుకుంటున్న వీడియోపై అసభ్యకర కామెంట్లు పోస్టు చేసిన యూ ట్యూబర్ ప్రణీత్ హన్మంతును సీసీఎస్, హెడ్‌క్వార్టర్స్ పోలీసులు 6వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు ఎదుట గురువారం హాజరుపర్చారు. ఇతరుల పోస్టుకు ప్రణీత్ కామెంట్లను పోస్టు చేశాడని, రిమాండ్‌ను తిరస్కరించాలని కోరుతూ నిందితుడి తరపు న్యాయవాది కోర్టుకు వాదనలు వినిపించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ అభ్యంతరం వ్యక్తం చేస్తూ.. రిమాండ్‌కు తరలించాలని కోర్టును కోరారు. పీపీ వాదనలను ఏకీభవించిన కోర్టు నిందితుడికి 14 రోజుల పాటు రిమాండ్ విధిస్తూ మెజిస్ట్రేట్ ఉత్తర్వులు జారీ చేశారు. నిందితుడిని చంచల్‌గూడ జైలుకు తరలించారు. నిందితుడిపై 67-బీ ఐటీ యాక్ట్, పోక్సో యాక్టుతో పాటు 79, 294 బీఎన్ఎస్ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. డల్లాస్ నాగేశ్వర్‌రావు, బుర్రా యువరాజ్, పాయి ఆదినారాయణ పేర్లు సైతం ఎఫ్ఐఆర్‌లో చేర్చగా వారు పరారీలో ఉన్నట్లు రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు. త్వరలో వారిని అదుపులోకి తీసుకుంటామని, విచారణ కొనసాగుతున్నదని పేర్కొన్నారు. రిటైర్డు ఐఏఎస్ అధికారి తనయుడైన ప్రణీత్.. యూట్యూబ్ కంటెంట్ క్రియేటర్లలో ప్రముఖుడని, రోస్ట్ వీడియోలు చేస్తూ లక్షమంది అభిమానులను సొంతం చేసుకున్నాడని రిపోర్టులో తెలిపారు. నిందితుడి సోదరుడు అజయ్ హన్మంతు స్టైలీష్ టిప్స్‌తో పాపులర్ ఛానల్ 'ఏ జూడ్ ' నడిపిస్తున్నట్లు వివరించారు. 'డార్క్ కామెడీ' పేరుతో తండ్రి- కూతురు వీడియోపై చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో సినీ హీరోలు సాయిధరమ్ తేజా, మంచు మనోజ్, విశ్వక్‌సేన్, కార్తికేయ, సుధీర్‌బాబు సైతం స్పందించారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని మెసేజ్‌ల ద్వారా తెలిపారు.

నూతనంగా డీజీపీగా నియమితులైన జితేందర్‌ను గురువారం నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

- సిటీబ్యూరో, జూలై 11 (నమస్తే తెలంగాణ)

పాత నేరస్తుడి పరిచయంతో..

హాష్ ఆయిల్ విక్రయిస్తున్న నిందితుడి అరెస్టు

సిటీబ్యూరో, జూలై 11 (నమస్తే తెలంగాణ): నగరంలో హాష్ ఆయిల్ విక్రయించేందుకే ప్రయత్నిస్తున్న ఓ పాత నేరస్తుడిని సౌత్‌వెస్ట్ జోన్ పోలీసులు అరెస్టు చేశారు. అతడి వద్ద నుంచి 825 గ్రాముల హాష్ ఆయిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. టాస్క్‌ఫోర్స్ డీసీపీ వైవీఎస్ సుదీంద్ర కథనం ప్రకారం.. నిజామాబాద్ జిల్లాకు చెందిన నవీన్ స్థానికంగా మత్తుపదార్థాలు విక్రయిస్తూ అక్కడి ఎక్సైజ్ పోలీసులకు పట్టుబడి.. నిమాజాబాద్ జైలుకు వెళ్లాడు. ఆ జైలులో హాష్ ఆయిల్ విక్రయిస్తూ పట్టుబడిన అరక్‌కు చెందిన యేసయ్య కూడా ఉన్నాడు. ఈ క్రమంలో నవీన్, యేసయ్య మధ్య పరిచయం ఏర్పడింది. జైలు నుంచి బయటకు వచ్చిన నవీన్ నేరుగా యేసయ్య ఉండే అరక్, లంబసింగి ప్రాంతానికి వెళ్లి, అక్కడ రూ. 50 వేలకు 825 గ్రాముల హాష్ ఆయిల్‌ను కొనుగోలు చేసి హైదరాబాద్‌కు చేరుకున్నాడు. సికింద్రాబాద్ జేబీఎస్ ప్రాంతంలో హాష్ ఆయిల్‌ను విక్రయించేందుకు ప్రయత్నిస్తుండగా.. విశ్వసనీయ సమాచారం మేరకు వెస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ బాలస్వామి ఆధ్వర్యంలోని బృందం నిందితుడిని అరెస్టు చేసింది.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ASTROLOGY

★శివశక్తి జ్యోతిష్యాలయం: పేరు, చేతిరేఖలు, ముఖం చూసి జ్యోతిషం చెప్పబడును. ప్రేమ, చదువు, ఉద్యోగం, వ్యాపారం, భార్యాభర్తల సమస్యలు, ఎటువంటి సమస్యలకైనా 11 రోజులలో పరిష్కారం చూపబడును. చైతన్యపురి: 7993422886. **NT-326025**

ఓం శివదుర్గా జ్యోతిష్యం

★వీరు శివమర్ర దైవశక్తితో కేరళ సమాధి జపం సర్వమంత్ర సిద్ధి పొంది వున్నారు. అఘోర మరియు నాగసాధువులతో కలిసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యలకైనా 11 రోజులలో పరిష్కారం, శివం రోడ్. ఫోన్: 9866177085. **NT-333815**

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. **NT-334246**

WATER PROOFING

★సాయి బాలాజీ వాటర్ ప్రూఫింగ్: బిల్డింగ్, శ్లాబ్, బాత్‌రూం, సైడ్‌వాల్స్, వాటర్ ట్యాంక్, సంప్, ఎనీ లీకేజ్, బ్రాండెడ్ కెమికల్స్‌తో, 10 సం॥ గ్యారంటీతో చేయబడును. Ph: 9121195558. **NT-326018**

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. **NT-334237**

CHITS

★కపిల్ చిట్స్ (Since 44 Years)లో 10, 25, 30 లక్షలు, 50 లక్షలు & 1 కోటి రూపాయల చిట్స్ కలవు. వేకెంట్ చిట్స్ కలవు. ఫోన్: 8464919899. **NT-333891**

OLD AGE HOME

★వృద్ధులు & భార్యాభర్తలు A/c & N/C అటాచ్డ్ బాత్‌రూం, మేడిపల్లి/ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు, ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి, 24/7 మెడికల్ సర్వీస్. Ph: 7981467036, 9391039990, 9515474083. **NT-333820**

PLOT FOR SALE

★విహారి న్యూ City శ్రీశైలం హైవే, కడ్తాల్ దగ్గర, DTCP RERA Apprd. ప్లాట్లు, ఫార్మా విలేజ్ మెగా టౌన్‌షిప్, RRRకి దగ్గరలో గ॥ 8,459/- & EMI సౌ॥, CC రోడ్లు మొ॥ అన్ని Devps.తో. Ph: 9985469896. **NT-325871**

★బిగ్ వెంచర్ 75 ఎకరా గేటెడ్ కమ్యూనిటీ రిసార్ట్ ఫామ్ ప్లాట్స్, నియర్ యాదాద్రి ఆలేర్ ఓన్లీ 6 లాక్స్ ఫామ్‌ప్లాట్స్ రిసార్ట్ మెంబర్‌షిప్ ఫ్రీ. 6304274859. **NT-339533**

★షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఅవుట్‌లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 0% ఇంట్రెస్ట్‌తో 40 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, సైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027. **NT-333829**

PLOT FOR SALE

★శ్రీశైలం హైవే RRR దగ్గరలో DTCP + ఫామ్ ల్యాండ్ ప్లాట్లు కలవు. ఇప్పుడు గజం: 7,000 రూపాయలుగల ప్లాట్లు కేవలం 5,000+3,500 రూపాయలకు మాత్రమే గజం ఇవ్వబడును. Ph: 9177619716. **NT-327680**

★అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ హైవే AIIMS హాస్పిటల్, బీబీనగర్ రైల్వేస్టేషన్‌కు అతి సమీపంలో HMDA Approved మరియు Farm Plots కలవు. Ph: 9885877877. **NT-325757**

★DTCP Approved Golf Resort Sandalwood Farm Plots, Near Aleru & Salvapur, 120, 240 Sq.yard Plots, Free Club Membership & Resort Facilities. For Details: 9553147826. **NT-325756**

★అతి తక్కువ ధరలో జడ్చర్ల Townకి ఆనుకుని 50 ఎకరాల ఫాంల్యాండ్ గుంట 4.50 లక్షలు మాత్రమే. అవకాడ మొక్కలతో ఆదాయం పంచి ఇవ్వబడును. Ph: 7396428222. **NT-325754**

★బీబీనగర్ AIIMS హాస్పిటల్ దగ్గర్లో HMDA & RERA అప్రూవ్డ్ విల్లా ప్లాట్లు 75% లోన్‌తో/రామగిరి దగ్గర్లో DTCP & ఫాం ప్లాట్లు EMIతో కలవు. 9666703666. **NT-320396**

★101 Acres: HMDA & DTCP Approved Premium Villa & Commercial Plots 16,500 to 22,000 @ Srisailam Road / Maheshwaram & Sagar Road. Ph: 9900043444 / 9966632101. **NT-325809**

★2 వేలకే గజం.. ప్లాట్స్... యాదగిరి గుట్టకి 6 కి॥మీ॥ – అన్ని డెవలప్‌మెంట్స్‌తో.. 12 ప్లాట్స్ కలవు. కాటేజెస్/ గెస్ట్ హౌజ్/ ఇల్లు కట్టుకోవచ్చు.. స్పాట్ రిజి. Cont: 8008091512 **NT-325875**

FLAT FOR SALE

★39 Lakhs only Nagole & Boduppal East & West Facing 2BHK & 3BHK 1000, 2000 Sft. in Prime Location, Car Park. Avail. Ph: 6309345838, 9502937289. **NT-328267**

WANTED

★Wanted Degree Students / Teacher's/ Lecturer's for Tuitions to Teach Maths, Physics, Chemistry and Computer Science for Intermediate Vocational Collage NEXGEN ACADEMY at Thumakunta Hostel from 6.30 PM to 8.30 PM. Contact on Cell: 8309582476. **NTZ-340164**

★Male Wardens for Ashray Akruti (HI) Boys Hostel, Begumpet, Hyd. Attractive Salary with Accommodation. Qlfy: Graduation, Age: 35 to 45 yrs. 8106841115, 9000111148. **NT-97898**

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు మార్కెటింగ్ పర్సన్స్ కావలెను. మంచి కమీషన్ + ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. ఫోన్: 9603849814, 6305680989. **NT-326016**

★దేవరయాంజాల్ (కొంపల్లి దగ్గర) మెడికల్ గోడౌన్‌లో (పాత VRL Co. ప్రక్కన) పని చేయుటకు 10/Inter పాస్/ఫెయిల్ అబ్బాయిలు 40 Yrs. వయస్సువారు కావలెను. ఫోన్: 9246156622, 8074316321. **NT-14262**

★రియల్ ఎస్టేట్ సంస్థ కొరకు సొంత కారు ఉండి, మా కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు అనుభవం కల్గిన వారికి ఇదే మా ఆహ్వానం. సంప్రదించండి: 7981217883. **NT-339520**

TO-LET

★3 Shutters for Rent: Real Estate Offices & Other Offices, Shops etc., Mahalaxmi Venchar, Opp. Babil College, Dabilpoor Road, Medchal. Ph: 9949059324. **NT-325877**

CHANGE OF NAME

★I, SHOBHA JAJU, Daughter of Gokuldas Bhutada, R/o. 18-4-472/473/7, "JAJU KUNJ", Shamsheer Gunj, Aliabada, Hyderabad, Telangana-500 053 have Changed My Name from "VIJAYASREE BHUTADA" to "SHOBHA JAJU" for all purposes. **NT-326153**

LOST

★I, RADHA RADHAKRISHNA, S/o. R Mallaiah, R/o. H.No. 16-11-19/5/D/2, Chekolar White House, Saleem Nagar, Malakpet, Hyderabad-500 036. I Lost Sale Deed Doc.No. 7924/2014, Sy.No. 210/1RU, 210/4RU, 236/1RU, 236/2RU, 236/3RU, 236/4RU, 237/RU, Plot No. 173, 174, 175RU, Flat No. 403, Krishna Residency Apartment, Vengamukka Palem, Joint Sub-Registrar, Ongole. Finders Call: 9394555374. **NT-326151**

★I, PENTAIAH PASHAM, S/o. Pasham Veraiah, 34-Puppalaguda, Rajendra Nagar, Ranga Reddy-500 075, while I was travelling Puppalaguda to Rajendra Nagar I Lost My Passport No. "B9577637", Dated 09/02/2024. If found, Call: 9346810511. **NT-326254**

★I, MEERJUMLA RAVI KUMAR, S/o. Late Meerjumla Jagannatham, R/o. H.No. 23-4-229, Near MCH Play Ground, Sultan Shahi, Charminar, Hyderabad, T.S. Lost My Original Documents bearing No's. 411/2004 & 7774/1983 while I shifting house from Vanasthalipuram Sai Nagar to Sharada Nagar. If anybody found, please Contact: 9502850714. **NT-326029**

★I, NATHI PAVANI, D/o. Parsha Ramulu, R/o Flat No. 306, Bhavya's LIG, Navodaya Colony, Kukatpally, Hyderabad, T.S., Lost My Original Passport No: J9832640, Near Jagadgiri gutta Bus Stop area on 8th July, 2024. If anyone found, plz. Cont: 7989751769. & in My Passport My Name is NATHI PAVANI. **NT-326151**

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ. 400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ. 75/-

పూర్తి వివరాలకు: "నమస్తే తెలంగాణ" సంస్థల కార్యాలయం, #8-2-683, 1/7, B & B, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34 Cell: 9848077857

చక్రపురి, పేకేంద్రాబాద్ : 9182777202
మల్కాజ్‌గిరి, E.C.I.L: 9182777125
అబిడ్స్‌పేట్, మెహదీపట్నం : 9182777126
ఉప్పల్, తార్నాక : 9182777806
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

10 రోజుల్లో 1614 డీడీ కేసులు

55 మందికి 15 రోజుల వరకు జైలు

సిటీబ్యూరో, జూలై 11 (నమస్తే తెలంగాణ): నగర ట్రాఫిక్ పోలీసులు ఈ నెలలో 10 రోజులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 1614 కేసులు నమోదు చేసి, 992 చార్జిషీట్లు కోర్టుకు సమర్పించినట్లు అదనపు సీపీ విశ్వప్రసాద్ తెలిపారు. ఇందులో 55 మందికి 1 రోజు నుంచి 15 రోజుల జైలు శిక్ష పడిందని, 8 డ్రైవింగ్ లైసెన్స్‌లు సస్పెండయ్యాయని, పట్టుబడిన వారిపై రూ.21.36 లక్షల జరిమానా విధిస్తూ కోర్టు తీర్పు చెప్పిందని వివరించారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

సీఐడీ ఎస్పీ డా.లావణ్య



కుత్బుల్లాపూర్, జూలై 11: సోషల్ మీడియా ఎంత వేగంగా విస్తరిస్తున్నదో.. అంతే వేగంతో సైబర్ నేరాల ఉచ్చులో యువత పడిపోతున్నారని సీఐడీ ఎస్పీ లావణ్య సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. కొంపల్లిలోని శివశివాని ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ కళాశాలలో 2024- 26 విద్యా సంవత్సరానికి సంబంధించిన కొత్త బ్యాచ్ ప్రారంభమైంది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరి చేతిలో ఆండ్రాయిడ్ ఫోన్లు వచ్చాయన్నారు. ఇప్పుడు సోషల్ మీడియా ప్రభావం ఎక్కువ ఉన్నదని, దీనికి రెట్టింపుగా సైబర్ నేరగాళ్ల సంఖ్య కూడా పెరుగుతున్నదన్నారు. ఏదో ఒక లింక్ పంపించి, ఆశ చూపడంతో అమాయక యువత వారి ఉచ్చులో పడి నిలువునా దోపిడీకి గురవుతున్నారని పేర్కొన్నారు. అవగాహనతోనే సైబర్ నేరాలను నివారించే అవకాశం ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో హంప్పి మొబైల్ ఈడీ కోట సాయిసంతోష్, కళాశాల చైర్మన్ ఆర్తీ, వైస్ ప్రెసిడెంట్ డా.శైలేష్, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ దీపికా, డైరెక్టర్ డా.ఎస్‌వి. రమణారావు, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజలకు విజ్ఞప్తి

చాంగ్ యి ఇంటర్‌కనెక్ట్ టెక్నాలజీ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ (ఫాక్స్‌కాన్ ఇంటర్‌కనెక్ట్ టెక్నాలజీ లిమిటెడ్ యొక్క 100% అనుబంధ సంస్థ) వారు పర్యావరణ, స్టేట్ ఎన్విరాన్‌మెంట్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ అథారిటీ (SEIAA) ద్వారా పర్యావరణ అనుమతి (ఆర్డర్ నెం. SIA/TG/INFRA2/436218/2023, తేదీ: 27-07-2023) పొందినారు. ప్రతిపాదిత విస్తరణ క్లియరెన్స్ కాపీలు తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి వద్ద అందుబాటులో ఉన్నాయి మరియు MoEFCC వెబ్‌సైట్‌లో కూడా చూడవచ్చు **(http://parvesh.nic.in).**

చాంగ్ యి ఇంటర్‌కనెక్ట్ టెక్నాలజీ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
(ఫాక్స్‌కాన్ ఇంటర్‌కనెక్ట్ టెక్నాలజీ లిమిటెడ్ యొక్క 100% అనుబంధ సంస్థ)
ఇండస్ట్రియల్ పార్క్ (IP), కొంగర కలాన్, ప్లాట్ నెం. 1,
రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదురుగా, కొంగర కలాన్ (V),
ఇబ్రహీంపట్నం (M), రంగారెడ్డి జిల్లా, తెలంగాణ.

SHINHAN BANK

షిన్హాన్ బ్యాంక్ (రంగారెడ్డి బ్రాంచి)
ఎస్ఎల్ ఎన్ టెల్లినస్, 1వ అంతస్తు, సర్వే నెం.133, గచ్చిబౌలి, శేరిలింగంపల్లి, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-500032, ఇమెయిల్ ఐడి: credit.rr@shinhan.com టెలిఫోన్.040-66352000

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) నుండి **షిన్హాన్ బ్యాంక్**కు దిగువ తెలిపిన బకాయిలు రాబట్టుకొనుట కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/ఛార్జ్ చేసిన, **షిన్హాన్ బ్యాంక్** (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే లాంఛనప్రాయ/భౌతిక స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తులు **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అదే"** ప్రాతిపదికన దిగువ తెలిపిన తేదీన విక్రయించబడుతుందని సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

రిజర్వు ధర మరియు బయానా డిపాజిట్ దిగువ తెలియజేయబడినవి:

రుణగ్రహీత/ తనఖాదారు పేరు మరియు చిరునామా: 1) శ్రీ భూరెడ్డి కరుణాకర్ రెడ్డి, తండ్రి అంజయ్య భూరెడ్డి, 2) శ్రీమతి భూరెడ్డి అలివేలు, భర్త అంజయ్య భూరెడ్డి మరియు 3) శ్రీ భూరెడ్డి నర్సిరెడ్డి, తండ్రి అంజయ్య భూరెడ్డి, అందరి నివాసం: ఇంటి నం. 6-205, కుంటూర్ గ్రామం, పెద్ద అంబర్‌పేట్, హయత్‌నగర్, రంగారెడ్డి, తెలంగాణ-501505.

సెక్యూర్డ్ స్థిరాస్తిని విక్రయించి రాబట్టుకోవలసిన బకాయి మొత్తం : 10.07.2024 నాటికి రూ.34,10,560/- మరియు తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు వ్యయాలు.

విక్రయించనున్న సెక్యూర్డ్ స్థిరాస్తి వివరణ

రంగారెడ్డి, ఎల్.బి.నగర్ డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ వద్ద రిజిస్ట్రేషన్, పెద్ద అంబర్‌పేట్ నగర పంచాయతీ పరిధిలో రంగారెడ్డి జిల్లా, హయత్‌నగర్ రెవెన్యూ మండలం, కుంటూర్ గ్రామం వద్ద గల సర్వే నం. 24లో ఆర్.సి.సి. రూఫ్‌తో 1,680 చదరపు అడుగుల బిల్టప్ ఏరియాతో (గ్రౌండ్ ఫ్లోర్-840 చదరపు అడుగులు+మొదటి అంతస్తు-840 చదరపు అడుగులు) 100 చదరపు గజాలు లేదా 83.61 చదరపు మీటర్లకు సమానమైన విస్తీర్ణపు భూమి, ఇంటి నం. 6-205 కలిగిన నివాస జి+1 ఇల్లు యావత్తు మరియు **సరిహద్దులు:** ఉత్తరం: పొరుగువారి ఆస్తి, దక్షిణం: ఇంటర్నల్ రోడ్డు, తూర్పు: ఇంటి నం. 6-204, పడమర: ఇంటి నం. 6-206.

లిబ్రుద్ధర: రూ.45,00,000/- బయానా: రూ.4,50,000/- బిడ్ పెంపుదల: రూ.10,000/-

వేలం తేది మరియు సమయం: 21.08.2024 ఉ.11.00 గం.నుండి సా.4.00 గం.మధ్య.
(5 నిమిషాల అపరిమిత ఆటో పొడగింపులతో) ఇ-వేలం వెబ్‌సైట్: www.bankeauctionwizard.com

బయానా దాఖలుకు చివరి తేది: 20.08.2024 సా.5.00 గం.వరకు లేదా ఆలోగా

అమ్మకం యొక్క సవివరమైన నియమనిబంధనల కొరకు **https://www.bankeauctionwizard.com**లో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. కాగోరు బిడ్డరు రిజిస్ట్రేషన్, లాగిన్, బిడ్డింగ్ రూల్స్ కొరకు **https://www.bankeauctionwizard.com**లో ఏర్పాటుచేసిన లింక్‌ను దర్శించండి మరియు తమ యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్ ఉచితంగా పొందవచ్చును. కాగోరు బిడ్డరు సర్వీస్ ప్రొవైడర్ **మెసర్స్ అంటరెస్ సిస్టమ్స్ లిమిటెడ్, బెంగళూరు, MS. సుశ్మిత బి.ఎం., కాంటాక్ట్ నెం.8951944383/080-45982100.** ఇమెయిల్ ఐడి: **sushmitha.b@antaressystems.com** నుండి ఇ-వేలంపై ఆన్‌లైన్ శిక్షణ పొందవచ్చును. కాగోరు బిడ్డరు సంప్రదించండి: **అధీకృత అధికారి శ్రీమతి మాధవి దాశిక (సీనియర్ వైస్ ప్రెసిడెంట్), కాంటాక్ట్ నెం.9951339977/ 040-66352000.**

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6